
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 16 నవంబరు 2025
5
చిత్తూరు



వీధి కుక్కల నియంత్రణకు నోటీసులు జారీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : వీధి శునకాల నియంత్రణ విషయంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చిత్తూరు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మార్గ నిర్దేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ పరిధిలోని విద్యా సంస్థలు, హాస్పిటల్స్, స్పోర్ట్స్ కాంప్లెక్సులు, బస్ డిపోలు, బస్టాండులు, రైల్వే స్టేషన్లో వీధి శునకాల ప్రవేశించకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ సంబంధిత సంస్థలకు నోటీసులు జారీ చేసింది. వీధి కుక్కలు రాకుండా, తగిన చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, గేట్లు ఏర్పాటు చేయాలని, వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని, నోడల్ ఆఫీసర్లు నియమించి ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆసుపత్రుల్లో రేబిస్ వ్యాక్సిన్ రికార్డులను నిర్వహించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గడచిన మూడు రోజులుగా నగరపాలక ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని విద్యా సంస్థలు, హాస్పిటల్స్, స్పోర్ట్స్ కాంప్లెక్సులు, బస్ డిపోలు, బస్టాండు, రైల్వే స్టేషన్ అధికారులకు నోటీసులు అందించారు. ఎనిమిది వారాల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

మరణ మృదంగం





శనివారం తెల్లవారుజామున మృతిచెందిన జీవమ్మ (ఫైల్)




నిన్న కూర్మాయిపల్లి.. నేడు బర్గూర్‌లో..
'కుంకీ' ఏనుగులకు శిక్షణ పూర్తయ్యేదెప్పుడో..
శాశ్వత పరిష్కారం చూపని పాలకులు
అటవీ శివారు గ్రామస్తులు గజగజ

డ్రోన్ కెమెరాలతో ఏనుగుల కదలికలను పరిశీలిస్తున్నామని, ఎప్పటికప్పుడు పరిశీలించి అవి ఎక్కడున్నాయో, ఏ గ్రామాల వైపు వస్తున్నాయో ముందుగా ప్రజలకు సమాచారం ఇస్తున్నామని కుప్పం ఎఫ్ఆర్ఓ జయశంకర్ తెలిపారు. అయితే రైతు కిట్టప్ప ప్రాణం పోతుందా. జీవమ్మ ఉసురు తీయకముందే ఎందుకు అప్రమత్తం చేయలేదన్నది అంతుచిక్కని ప్రశ్న. రక్షిత అటవీ ప్రాంతం చుట్టూ కందకాలు, సోలార్ ఫెన్సింగ్, నీటి వసతి, ఆహార సౌకర్యాలు కల్పించేందుకు కేవలం రూ.17 కోట్లు అవసరమని ప్రస్తుత చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నాలుగు నెలలవుతున్నా ఇంతవరకూ ఆమోదించలేదు. తాజాగా నాలుగు రోజుల క్రితం పలమనేరు మండలం ముసలిమడుగుకు వచ్చిన అటవీ శాఖా మంత్రి పవన్‌కల్యాణ్ సైతం బాధితులను పరామర్శించకపోతే పోయారు, కనీసం ప్రతిపాదించిన నిధులు ఇస్తారో లేదో చెప్పలేదు. ప్రజల ప్రాణాలకు ఎటువంటి భరోసా ఇవ్వలేదు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ఐదేళ్లలో 27 ఏనుగులు చనిపోగా, 32 మంది పైనే మనుష్యుల ప్రాణాలు గజదాడుల్లో పోయినట్లు సమాచారం.

ప్రజాశక్తి - కుప్పం

ఏనుగుల గుంపు ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు ప్రజలకు, అటవీ శివారు ప్రాంత గ్రామస్తులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఏనుగులు గ్రామాల వైపు రాకుండా దండోరా వేయిస్తున్నాం, డ్రోన్ కెమెరాలతో పరిశీలిస్తున్నామని అటవీ సిబ్బంది చెబుతున్నా 'గజదాడుల మరణమృదంగం' ఆగడం లేదు.. నిన్న కూర్మాయిపల్లిలో ఒంటరిఏనుగు కాలికింద రైతు కిట్టప్ప ప్రాణం పోయింది.. శనివారం వేకువజామున కుప్పం సరిహద్దులోని తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా బర్గూరు సమీపంలోని జగనికొల్లై గ్రామ సమీపంలో (ఆంధ్ర సరిహద్దుకు నాలుగు కిలోమీటర్లు) వ్యవసాయ పొలం వద్ద వృద్ధ దంపతులపై ఐదు ఏనుగుల గుంపు దాడికి పాల్పడింది. ఈ దాడిలో జీవమ్మ (63), గోవిందన్ (67) తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించగా జీవమ్మ మృతిచెందింది. గోవిందన్ చికిత్స పొందుతున్నాడు. గ్రామం వైపు వచ్చిన ఏనుగుల మందను వేకువజామున స్థానికులు, అటవీ సిబ్బంది పెద్దఎత్తున టపాసులు కాలుస్తూ కుప్పం అటవీ ప్రాంతం వైపు మళ్లించారు.





జయంత్, వినాయక్ తిరిగొచ్చేనా..?

'దండోరా'తో సరి

తమిళనాడు వైపు నుండి ఏనుగులు వస్తుండడంతో అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో అటవీ సిబ్బంది దండోరా వేయిస్తున్నారు. ప్రధానంగా ఐదు ఏనుగుల గుంపు చెక్కు నత్తం, మల్లనరువైపు వచ్చే అవకాశం ఉండడంతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. రెండు రోజుల క్రితం కూర్మాయి పల్లి వద్ద రైతు కిట్టప్పని చంపిన ఒంటరి ఏనుగు ప్రస్తుతం తమిళనాడులోని మహారాజగడై అటవీ ప్రాంతంలో సంచరిస్తోంది. దీనికి తోడు గుడిపల్లి మండలం శ్రీనివాసపురం సమీపంలో ఓ ఒంటరి ఏనుగు తిరుగుతుండగా రామకుప్పం మండలం ననియాల, ఆరిమానిపెంట పరిసర ప్రాంతాల్లో రెండు ఒంటరి ఏనుగులతో పాటు రెండు ఏనుగుల గుంపు సంచరిస్తోంది. దీంతో ఏనుగులు గ్రామాల వైపు వచ్చే అవకాశం ఉండడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సిబ్బంది గ్రామాల్లో దండోరా వేయిస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత...

కుప్పం రిజర్వ్ ఫారెస్ట్ 37 వేల చదరపు మీటర్లు విస్తరించి ఉండగా 14 బీట్లుగా విభజించారు. అయితే 44 మంది రెగ్యులర్ సిబ్బంది అవసరం ఉండగా ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారు. కుప్పం ఫారెస్ట్ పరిధిలో ఐదు బేస్ క్యాంపులు ఒక అనిమల్ ట్రాకర్ టీం ఏర్పాటు చేయగా ఒక్కదానిలో ఐదు మంది చొప్పున 30 మంది సిబ్బంది ఉన్నారు. మొత్తంగా కుప్పం ఫారెస్ట్ రేంజ్ విస్తీర్ణం చూసుకుంటే సిబ్బంది కొరత ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

జయంత్, వినాయక్ తిరిగొచ్చేనా..?

కుప్పం ప్రాంతంలో ఏనుగు దాడుల నియంత్రణతో పాటు రాష్ట్రంలో ఎక్కడైనా ఏనుగులు దాడులు చేస్తే వాటిని అరికట్టేందుకు రామకుప్పం మండలం ననియాల ఎలిఫెంట్ క్యాంప్లో ఉన్న శిక్షణ పొందిన రెండు ఏనుగులను అధికారులు 6 నెలల క్రితం పలమనేరు సమీపంలోని ముసలిమడుగుకు తరలించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కర్ణాటక నుండి తీసుకువచ్చిన నాలుగు ఏనుగులకు శిక్షణ ఇచ్చేందుకు ననియాల వద్ద ఉన్న జయంత్, వినాయక్ లను పలమనేరుకు తరలించారు. దీంతో ననియాల ఎలిఫెంట్ క్యాంప్ కాస్త ఏనుగులు లేక బోసిపోయింది. అయితే ఇటీవల కాలంలో కుప్పం ప్రాంతంలో మళ్లీ ఏనుగుల సంచారం అధికం కావడంతో పలమనేరుకు తరలించిన జయంత్, వినాయక్ లను వెనక్కి తీసుకు రావాలని స్థానికులు కోరుతున్నారు. కర్నాటక తీసుకొచ్చిన నాలుగు ఏనుగులకు శిక్షణ ఎప్పుడు పూర్తవుతుందో మరి. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రరాష్ట్రాల అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో ముందుకు పోతేనే ఏనుగుల ప్రాణాలు, మనుష్యుల ప్రాణాలను కాపాడేది.

సోలార్ ఫెన్సింగ్‌కు ప్రతిపాదనలు

కుప్పం రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు ఎఫ్ఆర్ఓ జయశంకర్ తెలిపారు. ప్రస్తుతం ఏడు కిలోమీటర్ల మేరకు సోలార్ ఫెన్సింగ్ పనులు దాదాపు పూర్తయ్యిందని, అయితే మరో 24 కిలోమీటర్లు వరకు సోలార్ ఫెన్సింగ్ వేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. దీనికోసం సుమారు మూడు కోట్ల రూపాయలు ఖర్చు కానుంది. అడవి జంతువుల నియంత్రణకు ప్రభుత్వం ఇటీవల చిత్తూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఏఐ టెక్నాలజీని వినియోగించిందని, అదే టెక్నాలజీని కుప్పంలో సైతం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.



'కరి' దాడులపై అవగాహనతో 'సరి'

వేలల్లో ఫీజులు వసూళ్లు..

- పేదలకు అందని ప్రైవేటు వైద్యం - గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు
- అంతు చిక్కని మెడికల్ మాఫియా - చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆందోళన

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరు మున్సిపాల్టీలో ప్రైవేటు ఆసుపత్రు లలో వేల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్నా వైద్యం మాత్రం అందడంలేదని, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, జిల్లా వైద్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం స్పందన లేకపోవడంతో దళిత సంఘాలు రోడ్డు పైకి వచ్చి ఆందోళన చేయాల్సిన పరిస్థితి వచ్చింది. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టి కమిటీ సభ్యులు రాజా, ఎమ్మార్పీఎస్ నాయకుడు బి నం సింహులు మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రిలో అనారోగ్యంతో వెళితే వెంటనే వాళ్లు రక్త పరీక్షలు చేయించుకోవాలని 5 వేలు రూపా యలకు పరీక్షలు రాస్తారన్నారు. పరీక్షలు అయిన తర్వాత చికిత్సలు నిర వ్వహించి వేల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రోగి పరిస్థితి అత్యవసర చికిత్స అవసరం ఉన్నప్పుడు వెళ్లినా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చికిత్సలు నిర్వహించడం లేదని దీంతో ప్రాణా లు గాలిలో కలిసి పోయే పరి స్థితులు వస్తున్నాయని ఆవేద న వ్యక్తం చేశారు. సుమారు 8 నెలల క్రితం డాక్టర్ శివప్రసాద్ హాస్పిటల్‌లో మాల మహానాడు కార్యకర్త ఎం నాగరాజు హాస్పిటల్ లో వైద్యం సరిగ్గా అందించని కారణంగా మృతి చెందా రన్నారు. ఈ విషయంపై అప్పటి తహాశీల్దారుకు మెడికల్ అధికారులకు ఫిర్యాదు చేశామని, అధికారులు ఎవరూ పట్టించు కోలేద న్నారు. దీనిపై చిత్తూరు డిఎంఅండ్ హెచ్‌వో కు మే నెల 5వ తేదీ ఫిర్యాదు చేశామని తెలిపారు. జిల్లా అధికారులు కూడా ఇప్పటి వరకు విచారణకు రాలే దన్నారు. ఆసుపత్రి ఆవరణలో నిర్వహించే మెడికల్ స్టోర్లులో జనరిక్, జనరల్ మెడిసిన్స్ మాత్రమే ఇచ్చి ఎంఆర్‌పి రేట్లు వాటిపై ఎంత ఉంటే అంత తీసుకుంటూ ఒక్క రూపాయి కూడా తగ్గించడం లేకుండా దోచుకుంటు న్నారని ఆరోపించారు. ఒక్క రూపాయి ధర వున్న మాత్రను 20 రూపా యలకు అమ్ముతున్నారని ఇలాంటి మెడికల్ మాఫియాలపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేసిన పాపాన పోలేదన్నారు. వారు కూడా మామూళ్ల మత్తులో ఉన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కుమార్, రెడ్డి, మనీ, రవన్న, పాపన్న, దివాకర్, చిన్నప్ప , దళిత సంఘ నాయకులు పా ల్గొన్నారు.



ఆందోళన చేపట్టిన దళిత సంఘాల నాయకులు

బిర్సా ముండాను ఆదర్శంగా తీసుకోవాలి

గిరిజన సంక్షేమ శాఖ పీడీ ఎస్‌మూర్తి

ప్రజాశక్తి-చిత్తూరు టౌన్ (పూతలపట్టు) : గిరిజన స్వాతంత్ర సమర యోధుడు బీర్సా ముండాను ప్రతి విద్యార్థీ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పీడీ ఎస్ మూర్తి తెలిపారు. శనివారం కొండారెడ్డి పల్లె గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బీర్సా ముండా జయంతి వేడుకల ముగింపు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ డైరెక్టర్ విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారన్నారు. ప్రతి విద్యార్థీ బీర్సాను ఆదర్శంగా తీసుకొని ధైర్య సాహసాలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నగర మేయర్ అనురాధ మాట్లా డుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడ పాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ మాజీ



ప్రాజెక్టు అధికారి చిట్టిబాబు, డివిఎంసి మెంబర్లు రాజ్ కమార్, వరలక్ష్మి, మాజీ డివిఎంసి మెంబర్ మునుస్వామి గిరిజన నాయకులు ఆరుముగం, పాఠశాల ప్రిన్సిపాల్ రేఖ పాల్గొన్నారు.

సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరిస్తాం

అంగన్‌వాడీ వర్కర్స్‌కు ఎమ్మెల్యే భరోసా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరిస్తుందని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ భరోసా ఇచ్చారు. పూతలపట్టు నియోజకవర్గం పరిధిలో మినీ అంగన్‌వాడీలుగా పనిచేస్తూ మెయిన్ అంగన్‌వాడీలుగా ప్రమోషన్ పొందిన వారికి శనివారం స్థానిక లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో ఉద్యోగోన్నతి పొందిన పత్రాలను అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు నిస్వార్థంగా గౌరవ వేతనం తీసుకుంటూ చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించాలంటూ సుదీర్ఘ కాలం పాటు సీఐటీయూ నిర్వహించిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం మినీలను మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యనియన్ జిల్లా కార్యదర్శి షకీలా, నాయకులు మమత, వరలక్ష్మి లతోపాటు బంగారుపాళ్యం ప్రాజెక్టు సిడిపిఓ వినీత, ఐరాల ప్రాజెక్టు సిడిపిఓ నిర్మల సూపరువైజర్లు సరళ ఐరాల, బంగారుపాలెం ప్రాజెక్టుల నుండి పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు

మెనూలో మార్పులు

● సన్నబియ్యం సరఫరా ● మధ్యాహ్న భోజనంపై సంతృప్తి

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తోంది. సన్నబియ్యం సరఫరాతో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు చెబు తున్నారు. గతంలో తెల్లకార్డు దారులకు సరఫరా చేసే (దొడ్డుబియ్యం) స్థానంలో సన్నబియ్యం సరఫరాతో ప్రభుత్వ పాఠశాల్లో చదువుకొనే కొందరు విద్యార్థులు ఇంటి నుండి భోజనం తెచ్చుకొనేవారు. ప్రస్తుత ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేయడంతో పాఠశాల్లోనే భోజనాలు చేస్తున్నారు. మెనూలో తీసుకొచ్చిన మార్పులు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం బలోపేతానికి ఊత మిచ్చాయనే చెప్పాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఒక్కరికి రూ. 5.45 ఇస్తుంటే ప్రస్తుతం దీన్ని రూ. 6.19కి పెంచారు. ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు రూ, 8.17 ఉండగా దాన్ని రూ. 9.29కి పెంచారు. స్థానిక పరిస్థితులను బట్టి అందుబాటులో ఉండే కూరగాయలను కొనుగోలు చేసి పాఠశాలల్లో వంటమ్మలు మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు కూడా వారానికి ఓ మారు చికెన్, ఓ రోజు కోడిగుడ్డు అందించాల్సి ఉంటుంది. మెనూలో వచ్చిన మార్పులు సన్నబియ్యం సరఫరాతో గతంలో ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనం చేసేవారు 65 నుంచి 70 శాతం ఉండగా ప్రస్తుతం 80 నుండి 90 శాతం పెరిగినట్లు విద్యాశాఖ అధికారులు అంచనా వేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు డివైఈఓలు, ఎంఈఓలు పర్యవేక్షణ చేయాలి. ప్రభుత్వ మెనూ ప్రకారం అందిస్తున్నారా? లేదా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి.

విద్యా ప్రయివేటీకరణ తరువాత కార్పొరేట్, ప్రయివేటు బడుల్లో చేర్చేందుకు ఆర్థికస్థోమత లేని తల్లి దండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేరుస్తున్నారు. ఫీజుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు బడిలోనే ఓ పూట భోజనం గడిచిపోతోంది. జిల్లాలోని 1,923 ప్రాథమిక పాఠశాలల్లో 59,067 మంది, 181 ప్రాథమికోన్నత పాఠశాలలో 45,380 మంది, 330 ఉన్నత పాఠశాలలో 30,307 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం రూ. 19.60 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిబంధనల మేరకు మధ్యాహ్న భోజనం అందించాల్సి ఉంటుంది. ఆయా పాఠ శాలల ప్రధానోపాధ్యాయుడు భోజన నాణ్యతను పరిశీలించడంతో పాటు మెనూ ప్రకారం అందిస్తున్నారా? లేదా అనే విషయాన్ని రోజువారి పరిశీలించాలి. ఇక సంక్షేమ వసతి గృహాల విష యానికి వస్తే సాంఘీక సంక్షేమశాఖ ద్వారా ఉమ్మడి జిల్లాలో 116 బాల, బాలికల వసతి గృహాల్లో 8,823 మంది విద్యార్థిని విద్యార్థులు, 62 బిసి వసతి గృహాల్లో 4,432 మంది విద్యార్థిని విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఆరు గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో 279 మంది బాలురు, 67 మంది బాలికలు వసతి పొందుతున్నారు. మైనార్టీల విషయానికి వస్తే చిత్తూరు గురుకుల వసతి గృహంలో 184 మంది విద్యార్థినులు, అన్నమయ్య జిల్లా మదనపల్లిలో 20 మంది బాలురు, తిరుపతి జిల్లా మైనారిటీ పోస్ట్‌మెట్రిక్ సంక్షేమ వసతి గృహంలో 46 మంది బాలికలు వసతి పొందు తున్నారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాల్సి ఉంటుంది.



మధ్యాహ్న బడి భోజనం మెనూ..

- **సోమవారం - తెల్లఅన్నం, కూరగాయాల కర్రీ, కోడిగుడ్డు చిక్కీ.**
- **మంగళవారం- లెమన్‌రైస్ లేదా టమోటా రైస్, చెన్నీ, కోడిగుడ్డు రాగిజావా.**
- **బుధవారం-తెల్లఅన్నం, కూరగాయలతో సాంబారు, గుడ్డు, చిక్కీ.**
- **గురువారం -వెజిటేబుల్ రైస్, యగ్‌కరీ, రాగిజావా.**
- **శుక్రవారం- తెల్ల అన్నం, పప్పు, గుడ్డ, చిక్కీ.**
- **శనివారం- తెల్లఅన్నం, పప్పు, చారు, బెల్లం పొంగల్, రాగిజావా.**

ఖుషీఖుషీగా 'విహారయాత్ర'

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ప్రజాదృష్టి

అటవీ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ రెండు రోజుల పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యటిం చారు.. తిరుపతి పర్యటన అనంతరం తిరిగి హైదరాబాద్ వెళ్లి, మరుసటిరోజు మళ్లీ పలమనేరుకు విచ్చేశారు.. ఇటు రాయలచెరువు ముంపు బాధితులైన కళత్తూరు నిర్వాసితులను తిరుపతి జిల్లాలో పరామర్శించలేదు.. అటు పలమనేరు ముసలిమడుగు వద్ద ఏనుగుల దాడిలో బాధితులనూ పలకరించ లేదు... ఏమైతేనేం రెండు రోజుల్లో రెండు రాష్ట్రాల్లో పర్యటించి మూడు కోట్లు ఖర్చు చేశారని తెలుస్తోంది. కేవలం 'పెద్దిరెడ్డి' అక్రమాలపై 'షో' చేసేందుకే విజిటింగ్ విహారయాత్ర చేశారా? అన్న అనుమానం కలగక మానదు.

డిప్యూటీ సిఎం ఈనెల 8, 9 తేదీల్లో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పర్యటించారు. పర్యటన షెడ్యూల్ అంతా గందరగోళం. 8వ తేదీ తిరుపతికి వచ్చి సుడిగాలి పర్యటన చేసి, ఈ బిజీ షెడ్యూల్లోనే మామండూరులో విహారయాత్ర చేసి, ఓ పుస్తకం సైతం చదువుతున్నట్లు ఫోజులిచ్చి అభిమానులను ఉత్సాహపరిచారు తప్ప తిరుపతి జిల్లావాసులకు ఒరిగిందేమీ లేదు. ఎర్రచందనంపై సమీక్ష చేసి 'ఆపరేషన్ కగార్' అంటూ పెద్దపెద్ద పదాలను వాడేశారు.. ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక ఉన్న 'అనకొండ'లు ఇంటిదొంగలే అన్నది అందరికీ తెలిసిన విషయమే. ఈ ఆపరేషన్ కగార్‌లో కూలీలు సమిథలు అవుతారే తప్ప, స్మగ్లర్లు ఎపుడూ సేఫ్. కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశానికి విచ్చేసిన పవన్‌ను కలిసి తమ గోడు వినిపించుకుందామని బాధితులు ప్రయత్నించినా అవకాశమే ఇవ్వలేదు. మరుసటిరోజు పక్కనే ఉన్న చిత్తూరు జిల్లాలో పర్యటించాల్సి ఉండగా, రాత్రికి హైదరాబాద్‌కు వెళ్లి మళ్లీ పలమనేరుకు మరుసటిరోజు విచ్చేయడం గమనార్హం. ఇదికాస్త విమర్శలకు తావివ్వడంతో మాజీ మంత్రి అక్రమాలను ఆధారాలతో సహా చూపించేందుకు డిప్యూటీ సిఎం సాహసోపేత పర్యటనకు వచ్చారని, ఆయన ధైర్యానికి హాట్సాఫ్ అంటూ ఆ పార్టీ అధినేతలు పొగడ్తలతో ముంచేశారు. వాస్తవానికి మాజీ మంత్రి అటవీ భూముల వ్యవహారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బహిర్గతమయ్యింది. గతంలోనే మాజీ మంత్రితో సహా వారి కుటుంబ సభ్యుల్లో నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. డిప్యూటీ సిఎం రెండు రోజుల పర్యటనలో కొత్తగా శంకుస్థాపనలు లేవు. ప్రారంభోత్సవాలు లేవు, అభివృద్ధి కార్యక్రమాలు లేవు.. బాధితుల పరామర్శలు లేవు. కేవలం పరిశీలన, ఫొటోషూట్‌తో పర్యటన ముగిసింది. ఏదిఏమైనా పేదలకు 'పైసా' కేటాయించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించే పాలకులు, హెలికాప్టర్లలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఏం ఒరగబెడుతున్నారో మరి.

ఎస్‌పి కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్

చిత్తూరు అర్బన్: ఎస్‌పి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌పి తుషార్ దూడి, అధికారులు మొక్కలు నాటా రు. అనంతరం ప్రతిజ్ఞ చే యిం చారు. జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్, ఏ.ఆర్ కార్యాలయం, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ , జిల్లా వ్యాప్త పోలీస్ స్టేషన్లలో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇన్‌చార్జ్ అడ్మిన్ ఆర్ రాజశేఖర్ రాజు, ఏఆర్ డిఎస్పీ చిన్ని కృష్ణ, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఆర్ఐ వీరేష్, ఏఏవో బాలాజీ, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎస్‌పి తుషార్ దూడి

అమరావతి తరహాలో కుప్పం అభివృద్ధి

- సుర్బాన కంపెనీతో మాస్టర్ ప్లాన్
- రూ. 1200 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ.64 కోట్లతో ఆర్టీసీ బస్టాండు ఆధునీకరణ
- ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం

ప్రజాశక్తి- కుప్పం: అమరావతి రాజధాని అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేసిన సుర్బాన కంపెనీతో కుప్పం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేసినట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం పట్టణ నడిబొడ్డున సుమారు రెండు ఎకరాల స్థలంలో రూ.10 కోట్లతో అత్యాధునిక వసతులతో నిర్మించనున్న కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధికి శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గంలో 1200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మరో 30 ఏళ్ల జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను మూడేళ్లలో సీఎం చంద్రబాబు చేసి చూపిస్తారన్నారు. కుప్పం మున్సిపాల్టీని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళిక అబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని అందులో భాగంగా రూ.10 కోట్లతో సెంట్రల్ పార్క్ అభివృద్ధి చేస్తారన్నారు. రూ.20 కోట్లతో కుప్పం మున్సిపాల్టీలో అండర్ డ్రైనేజీ నిర్మాణం, కుప్పంలో కనెక్టింగ్ రోడ్ల కోసం మరో రూ.14 కోట్లు, రూ.64 కోట్లతో ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునీకరించడంతో పాటు షాపింగ్ మాల్ నిర్మిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా కుప్పం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరు నెలల్లో కుప్పం సెంట్రల్ పార్కు అభివృద్ధి పనులను పూర్తి చేసి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు శాంతారాం, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, కమిషనర్ శ్రీనివాసరావు, జనసేన నేత నరేష్, కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమశేఖర్, రాష్ట్ర నేత గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, మాజీ ఏం సి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, ఆర్ఆర్‌రవి, మంజునాథ్, రెస్కో డైరెక్టర్లు తులసి, అనసూయ, ఆర్ముగం అమీర్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్ పాల్గొన్నారు.



సెంట్రల్ పార్కు అభివృద్ధికి భూమి చేస్తున్న ఎమ్మెల్సీ

మంచినీటి సరఫరాకు రూ.6 కోట్లు



ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మున్సిపాల్టీ పరిధిలోని అమరావతి కాలనీ, మోడల్ కాలనీ, జగనన్న కాలనీ, పలార్ల పల్లెకు మంచినీటి సమస్య పరిష్కారానికి రూ.6 కోట్లతో శనివారం పనులు ప్రారంభించారు. డికెపల్లి చెరువు వద్ద నుండి ప్రత్యేకంగా పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో పాటు అమరావతి కాలనీలో 3 లక్షల లీటర్ల వాటర్ ట్యాంకును నిర్మించి ఇంటింటికి మంచినీరు అందివ్వనున్నారు. దీనికి సంబంధించిన పనులకు శనివారం ఎమ్మెల్సీ శ్రీకాంత్, పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, కమిషనర్ శ్రీనివాసరావు , కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమశేఖర్, వేలు, రాష్ట్ర నేత గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, మాజీ ఏం సి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, ఆర్ఆర్ రవి, మంజునాథ్, రెస్కో డైరెక్టర్లు తులసి, అనసూయ, ఆర్ముగం, శివ, అమీర్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్ పాల్గొన్నారు.

నేడు కార్తీక వన భోజనాలు

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): పలమనేరు పరిరక్షణ సమితి, పలమనేరు తాలూకా ఏపిఎన్‌జీఓ అసోసియేషన్ సంయుక్తంగా ఆదివారం గంగవరం మండలం మామడుగు గ్రామం గజారావు ఫారెస్ట్ నర్సరీలో 7వ కార్తీక వనభోజనాలు కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నట్లు పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు టివిఎల్ నరసింహులు, ఎన్‌జీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు తెలిపారు. హాజరయ్యే వారి సౌకర్యం కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉసిరి వనంలో వనభోజనంతో పాటు మహిళలు, పిల్లలు కోసం ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ కార్యదర్శి నారాయణ, ఎన్‌జీవో కార్యదర్శి జయమ్మ పాల్గొన్నారు.

19న జాబ్ మేళా: ఎంపీడీవో

ప్రజాశక్తి -కార్వేటినగరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ బుధవారం కార్వేటినగరంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 11 కంపెనీల వారు పాల్గొంటారని పేర్కొన్నారు. కనీస విద్యార్హత ఇంటర్, డిగ్రీ పాస్, ఫెయిలు అయిన వారు 18నుండి 35 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగిన స్త్రీ , పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు అబ్దుల్ 8142509017 ఫోను నెంబరుకు సంప్రదించాలని కోరారు.

కుష్టు వ్యాధిపై అవగాహన


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి -సోమల: కుష్టు వ్యాధిని నివారించేందుకు ప్రజలు వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సిబ్బందికి చూపించి సరైన సమయంలో సరైన వైద్యం తీసుకోవడం ద్వారా వ్యాధి నివారించవచ్చునని సదుం మండలం చెరుకు వారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి చరణ్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు మండలంలోని 38 బృందాలు ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధి లక్షణాలు కలిగిన వారిని గుర్తించడం వారికి అవగాహన కల్పించడం అవసరమైతే వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. స్పర్శ లేని మచ్చలు శరీరం రాగి రంగులో ఉంటాయని చేతులు పాదాలు తిమ్మిరిగా ఉండడం, కళ్ళు పూర్తిగా మూసుకోకపోవడం తదితర లక్షణాలు గుర్తించిన వెంటనే రోగులు వైద్యులను సంప్రదించాలని కుష్టు వ్యాధి సంక్రమించిన వారు తుమ్మినా దగ్గినా నోటి నుండి బ్యాక్టీరియా గాలిలో కలసి ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని వైద్య సిబ్బందికి సహకరించి కుష్టు వ్యాధి నివారించేలా ప్రజలు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణ అధికారి నీలకంఠ, శ్యామల సిహెచ్ రమేష్, దీప, మనీషా, శివాని, ఆరోగ్య కార్యకర్తలు హేమలత, సరస్వతి, నాగరత్న, సుజాత పాల్గొన్నారు.


వైసీపీ కమిటీల ఏర్పాటులో పాల్గొన్న వైసిపి నాయకులు

వైసీపీ కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మండల పరిధిలో పంచాయతీల వారీగా వైసిపి కమిటీలను ఏర్పాటు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్సీ భరత్ సూచన నేపథ్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మురుగేష్ ఆధ్వర్యంలో పంచాయతీల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. శనివారం కొట్టాలూరు పంచాయతీ వైసిపి కమిటీని ఎన్నుకున్నారు. పంచాయతీ పార్టీ అధ్యక్షునిగా కేశవ తో పాటు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్,ఈశ్వర్,హెచ్ ఎమ్ శ్రీను, ఎంపీటీసీ చిన్నాదొరై, పాండి పాల్గొన్నారు.


విరాళం అందిస్తున్న దాతలు

గో సంరక్షణ ట్రస్ట్‌కి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి -ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కి లక్ష రూపాయలు చెక్కును చిత్తూరుకు చెందిన దాత భవ్య శ్రీ వారి కుటుంబ సభ్యులతో కలిసి అందించారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు వారికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

కందూరులో లక్ష దీపోత్సవం



ప్రజాశక్తి -సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని బజారు వీధిలో కార్తీక మాసం శనివారం ఏకాదశి సందర్భంగా నందీశ్వర స్వామి విగ్రహం నుండి బజారు వీధి మొత్తం లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. బజారు వీధి మొత్తం రంగురంగుల ముగ్గులతో మహిళలు నింపి అందమైన పూలతో అలంకరించి లక్ష దీపాలను నూనె ఒత్తులు వేసి ఉంచారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి మొదటి దీపం వెలిగించి అనంతరం వీధిలోని మొత్తం లక్ష దీపాలను వెలిగించారు. ఆర్యవైశ్య సంఘం గ్రామంలోని ఇతర మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

సుస్థిర అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి -సోమల: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సుస్థిర అభివృద్ధి లక్ష్యం పై శిక్షణ తరగతులను ఈనెల 17,20,27వ తేదీలలో మూడు రోజుల పాటు సర్పంచులు గ్రీన్ అంబాసిడర్‌లకు, స్వయం సహాయక సంఘాలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సి వి ఎస్ వి ప్రసాద్ తెలిపారు. గ్రామాలలో పర్యావరణాన్ని సంరక్షించుట పచ్చదనాన్ని పెంపొందించుట లక్ష్యంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని 17వ తేదీ సర్పంచులు, ఉపసర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు, గ్రీన్ అంబాసిడర్ లు గ్రీన్ గార్డులకు 20వ తేదీ, 27వ తేదీ స్వయం సహాయక సభ్యులకు(సంఘంలోని ఒక్క సభ్యురాలు మాత్రమే) నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు తప్పక హాజరు కావాలని కోరారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి- పలమనేరు: స్వచ్ఛ పలమనేరు సాధించే సంకల్పానికి నియోజకవర్గ ప్రజలందరూ కట్టుబడి ఉందామని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వ్యక్తిగత, సామూ హిక పరిశుభ్రత కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజలచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వి రమణారెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజు, కౌన్సిలర్లు సునీతా నాగరాజు, కిరణ్, బిఆర్సి కుమార్, టీడీపీ నాయకులు ఆర్‌బిసి కుట్టి, ఖాజా, లోకేష్, చిన్ని,రమేష్, సుదర్శన్ బాలాజీ, భాస్కర్, వెంకటరమణ, నాయకురాళ్లు ప్రమీలమ్మ, మురాదులతో పాటు పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు నరసింహులు, సీతారామయ్య, నారాయణ పాల్గొన్నారు.

చిత్తూరు (యాదమరి): జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం చిత్తూరు కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూ లించడం ఎంతో ముఖ్యం అని తెలిపారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కలెక్టరేట్‌లో అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సోమల: ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ, మొక్కలు నాటించే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గౌతమ్, కళాశాల అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


బంగారుపాళ్యంలో

బంగారుపాళ్యం: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల కేంద్రంలోని ప్రధాన వైద్యురాలు డాక్టర్ శిరీష అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వైద్య కేంద్రంలో పరిసరాలను పరిశుభ్రం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జస్వంత్ రాయల్, రాగా భవాని ప్రధాన ఏఎన్ఎం సుమతి భాయ్ ఐసిటిసి కౌన్సిలర్ బాబు, రోహిణి పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్వేటినగరం : మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్‌ను శనివారం ఎంపీడీవో టీ చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, గ్రీన్ అంబాసిడర్లు పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్త లేకుండా చూడడం మన అందరి బాధ్యత అని ఎంపీడీవో పేర్కొన్నారు. గ్రీన్ అంబాసిడర్ల వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, సర్పంచ్ ధనంజయవర్మ, ఏకాంబరం, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.


ఐరాలలో

ఐరాల: వరసిద్ధి వినాయక దేవస్థానంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర నిర్వహిం చారు. దేవస్థానం అతిథి గృహంలో ఈవో పెం చల కిషోర్ దేవస్థానం సిబ్బందితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. మాడ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓలు ధనంజయ, ఎస్‌వి కృష్ణారెడ్డి, శానిటరీ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించడం ద్వారానే రోగాలను అరికట్టి, ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని మేయర్ ఎస్ అముద పేర్కొన్నారు. 'స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక పరిధిలో 7వ వార్డులో కేశవరెడ్డి పాఠశాలలో వ్యక్తిగత సామాజిక శుభ్రతపై అవగాహన కార్యక్రమం, చిత్తూరు ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన మూత్రశాలలు ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా.పి.లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2వ డిపో మేనేజర్ రూపశ్రీ, కేశవరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ ముకూబ్, ఉపాధ్యాయులు, నగర పాలక అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు టీకేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కన్నయ్య ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు, దుమ్ము ధూళి మొదలుగా వాటిని పూర్తిగా తొలగించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గాయత్రి, యమున, శ్రీనివాస్, రిజ్వాన్, నూర్జహాన్ , విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలో అన్ని గ్రామపంచాయతీలోని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని పలమనేరు డివిజనల్ అభివృద్ధి అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రయ్య అన్నారు. శనివారం మండలంలో పలు పంచాయతీలు ఆయన పర్యటించి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. గౌరీ నగర్‌లో స్వామిత్వ గ్రామసభలో ఎంపీడీవో బాలాజి డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, సర్పంచు చంద్రమోహన్, స్థానిక నాయకులు రమణారెడ్డి, సుబ్బారెడ్డి, నగేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు స్వయం సహాయక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

పలమనేరు:పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలమనేరు గుడియాత్తం రోడ్డు పాత కంపోస్ట్ యార్డు లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ఆర్బిసి కు, నాగరాజు, బిఆర్సి కుమారు శెట్టి ,ఇతర టిడిపి నాయకులు పురపాలక సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -బంగారుపాలెం: మండల కేంద్రంలోని న్యూ ఫ్రెండ్స్ మెడికల్స్ యాజమాన్యం సాహుల్ ఆధ్వర్యంలో సంరక్ష సూపర్ స్పెషాలిటీ చెస్ట్ హాస్పిటల్ వారు ఆదివారం ఉదయం పదిగంటల నుండి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులపై పరీక్షలు చేయనున్నట్లు అవసరమైన వారు వైద్య శిబిరం హాజరై పరీక్షలు చేసుకుని తగిన మందులు తీసుకుని వాడాలని సూచించారు.


పచ్చదనం పెంచాలి: ఎంపీడీఓ



ప్రజాశక్తి- కార్వేటినగరం : మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో మొక్కలు నాటి పచ్చ దనాన్ని పెంచాలని ఎంపీడీవో టీ చంద్రమౌళి అన్నారు. కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గుంతలుగా ఉన్న రోడ్లను గుంతలు లేకుండా తన చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు పెరిగే అవకాశం ఉంటుందని అలాంటి సమయంలో చిన్నపాటి నీళ్లు నిలువ లేకుండా చూడాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కల నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ శిక్షణలో డిప్యూటీ ఎంపీడీఓ మధుసూదన్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

హడలెత్తించిన కొండ చిలువ!


రైతుల భయాందోళన



ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని కెంచన వల్ల పంచాయతీ, రెడ్డి వాని పోడు గ్రామ సమీపం లో కొండచిలువ రైతులను హడ లెత్తించింది. అటవీ సరిహద్దు పరిసర ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న వరి పొలంలో భారీ కొండచిలువ శనివారం ప్రత్యక్షమైంది. వరి పంటలో దాక్కున్న భారీ కొండ చిలువను చూసిన రైతులు భయాందోళనకు గురయ్యారు. వారిలో కొంతమంది రైతులు ధైర్యం చేసి కొండచిలువను చాకచక్యంగా పట్టుకొని సమీప అటవీ ప్రాంతంలో వదిలేశారు.

ఎస్‌టియు కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -చిత్తూరు (యాదమరి): ఎస్‌టియు నూతన కార్య వర్గాన్ని శనివారం ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గంగాధర నెల్లూరు మండల నూతన శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోటి, ప్రధాన కార్యదర్శిగా పెద్దబ్బ రెడ్డి ఆర్థిక కార్యదర్శిగా కె పరంధాం నాయుడు, మహిళా కన్వీనర్‌గా చంద్రిక, గౌరవ అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర రెడ్డి, ప్రహసిత్, జిల్లా కౌన్సిలర్లుగా కమలాపతి, ఢిల్లీ ప్రకాష్, మండల కార్యదర్శిలుగా లక్ష్మీ ప్రసాద్, తంగరాజు, సిపిఎస్ కన్వీనర్‌గా డింపుల్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



35 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి- రామకుప్పం: జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో కుప్పం పిఈఎస్ వైద్యశాల శనివారం రామకుప్పం లోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలనుండి వచ్చిన 35 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఐదుగురికి శస్త్రచికిత్సలు అవసరమవుతాయని నిర్ధారిం చారు. ఈ వైద్య శిబిరంలో పిఈ ఎస్ వైద్యులు హేమేశ్వరి, జ్యోతిక, అనురాధ, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, సీతాపతి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించాలి

స్పెషల్ ఆఫీసర్లకు డిఆర్‌ఓ కె మోహన్ కుమార్ ఆదేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి బుధ, గురువారాల్లో హెచ్‌ఓడిల తో కలసి మండల కార్యాలయాల క్షేత్ర స్థాయి పర్యటిన చేయాలని డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ ఆదేశించారు. మండల స్థాయి కార్యా లయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, ఇతర అంశాల పై శనివారం జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులతో డిఆర్ఓ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతి వారం మండల ప్రత్యేక అధికారులు సందర్శించాల్సిన ఒక సంస్థ పాఠశాలలు, హాస్టళ్లు, సచివాలయం, డ్రైనేజీ వ్యవస్థను సందర్శించాలని తెలిపారు. ప్రతి మంగళవారం సందర్శించాల్సిన సంస్థను సమూహంలో పోస్ట్ చేస్తారన్నారు. ప్రతి వారం వారి సందర్శన సమయంలో మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలంలోని అన్ని మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి బుధవారం లేదా గురువారం మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో పేర్కొన్న సంస్థను సందర్శించి, ప్రతి వారం గురువారం సాయంత్రం ముందు స్ప్రెడ్‌షీట్‌ను తయారుచేసి నివేదికలను కలెక్టర్‌కు అందజేయాలని తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి: ఎంఈవో

ప్రజాశక్తి -శాంతిపురం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిం చా లని ఎంఈవో చంద్రమ్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పరమ హంస యోగా నంద విద్యాలయ పాఠశాలలో వార్షిక క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ క్రీడల ఆవశ్యకత, ప్రాముఖ్యత గుర్తిస్తూ క్రీడ ల్లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థు లను ఆకాంక్షిం చారు. క్రీడలకు, చదువుకు సమ ప్రాధాన్యత ఇచ్చి, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న గొప్ప సిబిఎస్ఇ పాఠశాల ఇది అని కొనియాడారు. జాతీయ


క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

పరమహంస యోగానంద విద్యాలయంలో ఘనంగా వార్షిక క్రీడలు



మాట్లాడుతున్న ముఖ్య అతిథి

స్థాయి క్రీడలకు సైతం ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు ఎన్నిక కావాలని దేశానికి గొప్ప పేరు తీసుకొచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎనిమిదో తరగతి నాటికి విద్యార్థు లు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, తల్లితండ్రులను గౌర విస్తూ సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలని తమ ప్రసంగం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ పార్థీవులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆదినారాయణ, యశోద , విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

మాజీ ఏఎంసీ ఛైర్మన్ రామచంద్రనాయుడు

ప్రజాశక్తి - వికోట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికను టిడిపి అధిష్టానం నిర్ణయిస్తుందని వాటిని అతిక్రమించే వారిపై పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎంసి మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు తెలిపారు. వికోట టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో శనివారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఇటీవల వికోట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవిపై వివిధ మాధ్యమాల్లో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ పడుతున్నట్లు కొంతమందిపై కథనాలు రావడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం లోనే పెద్ద మండల మైన వికోటలో 18 గ్రామ పంచాయతీలలో పలమనేరు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిడిపి అధిష్టానం సర్పంచ్ అభ్యర్థులు ఎవరనేది నిర్ణయిస్తామన్నారు. అధి కారికంగా రిజర్వేషన్లు ఖరారు అయ్యేవరకు ఎవరికి ఇవ్వాలి అని పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని అంతవరకు ఎవరూ వ్యక్తి గతంగా తమకు తామే పార్టీ అభ్యర్థులుగా ప్రకటించ రాదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్ తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో వి కోట మైనార్టీల కోసం షాది మహల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించి నిధులను అప్పటి రాష్ట్ర మంత్రి అమరనాథరెడ్డి విడుదల చేశారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలోని ఇమాములు మౌజన్‌లకు వేతనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల విడుదల చేసే విషయమై మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు గుర్తు చేశారు. హజ్ యాత్రకు వెళ్లే మైనార్టీల సౌకర్యం కోసం రాష్ట్రంలో రెండు ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాట్లు చేయడాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని మైనార్టీలకు అన్ని విధాల న్యాయం దక్కుతుందని సీనియర్ మైనార్టీ నాయకులు రుహుల్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, పిఎసిఎస్ అధ్యక్షులు నారాయణస్వామి, హరినాథ్ రెడ్డి, రెస్కో డైరెక్టర్ చంద్రారెడ్డి. మైనార్టీ అధ్యక్షులు నాసిర్, శబరీష్. సర్పంచ్ విశ్వనాథ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాచంద్రనాయుడు

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో పౌల్ట్రీ ఇన్‌ఛార్జి మృతి

- అంధకారంలో పేద కుటుంబం
- ఆదుకోవాలని స్థానికుల వినతి


మృతి చెందిన సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బేలుపల్లి పంచాయతీ పరిధిలోని ఆకుల కొత్తూరు గ్రామానికి చెందిన పౌల్ట్రీఫాం ఇన్‌ఛార్జ్ టి సుబ్రహ్మణ్యం (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆ పేద కుటుంబం విషాదం నెలకొని ఆ గ్రామాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. జీవ నోపాధి కోసం చింతామణి సమీపంలోని పౌల్ట్రీ ఫారంలో ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం శుక్రవారం సాయంత్రం సొంత గ్రామం నుంచి తిరిగి పనిచేసే స్థలానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీనివాసపురం దగ్గర హరికేరి గ్రామం వద్ద సుబ్రహ్మణ్యం ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొనడంతో ఆయన తీవ్రమైన గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు ప్రారంభించారు.

కుటుంబం కన్నీరుమున్నీరు

సుబ్రహ్మణ్యానికి తల్లి లక్ష్మమ్మ, భార్య అరుణ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుమార్తె కావ్య పదో తరగతి చదువుతోంది. పెద్ద కుమారుడు తిరుపతి హాస్టల్‌లో విద్యనభ్యసిస్తున్నాడు. చిన్న కుమార్తె గ్రామంలోని స్కూలుకు వెళుతోంది. రోజువారి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఈ కుటుంబానికి సుబ్రహ్మణ్యం అత్యంత పెద్ద అండగా నిలిచేవాడు. ఆయన హఠాన్మరణంతో కుటుంబం పూర్తిగా దిక్కులేక అంధకారమయమైందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి

ఆర్థికంగా బలహీన పరిస్థితుల్లో ఉన్న ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని అత్యవసర ఆర్థిక సాయం, పిల్లలకు విద్యా సహాయం, కుటుంబ పునరావాస చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు, బంధువులు కోరుతున్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

పోలీసులకు ఫిర్యాదు


ద్విచక్రవాహనం పోగొట్టుకున్న వ్యక్తి

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల వారపు సంత సమీపంలోని రైతు సేవా కేంద్రం వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం శనివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వారపు సంతలో సరుకుల కొనుగోలు కోసం ద్విచక్ర వాహనంలో రాజీవ్ నగర్ కాలనీ నుండి వచ్చామని నిత్యావసర సరుకులు తీసుకుని ద్విచక్ర వాహనంపై ఉంచి ఉల్లిపాయలు కొనుగోలు మరిచిపోయి తీసుకు వద్దామని సంతలోకి వెళ్లి ఉల్లిపాయలు తీసుకొని వాహనం వద్దకు రాగా అప్పటికే వాహనం చోరీకి గురైనట్లు వాహన యజమాని నాగరాజు కుమారుడు దేవరాజ్ తెలిపారు. ద్విచక్ర వాహనం చోరీకి గురైన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు.


మాట్లాడుతున్న డిడివో రామచంద్రయ్య

అలసత్వం వహించొద్దు

సచివాలయ సిబ్బందికి అధికారి ఆదేశం

ప్రజాశక్తి- పెద్దపంజాణి:గ్రామ సచివాల సిబ్బంది తన విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో చొరవ చూపాలని పలమనేరు డివిజన్ అభివృద్ధి అధికారి రామచంద్రయ్య అన్నారు. శనివారం రాయలపేట కమ్మపాలెం సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని హాజరు పట్టిక మూమెంట్ రిజిస్టర్ ఇతర రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉండాలని, అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని, పర్యావరణ పరిశుభ్రత చాలా ముఖ్యమని, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించేందుకు అందరు కృషి చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో సిబ్బంది అందరూ పాల్గొనాలని, తల్లికి వందనం పథకం కింద ఇంకా 21 మంది మండలంలో ఎన్పీసీఐ పెండింగ్ ఉందని వారికి ఎన్పీసీఐ ఆన్లైన్ ద్వారా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఎంపీడీవో బాలాజి, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, గ్రామ రెవెన్యూ అధికారి ఉమా శంకర్, రాజన్న, పంచాయతీ కార్యదర్శులు రెడ్డి శేఖర్,శశికళ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి - విజయపురం (నగరి) : పట్టణ, మండల పరిధిలో శనివారం గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని పుస్తక ప్రదర్శన చేపట్టారు. విద్యార్థులు గ్రంథాలయానికి విచ్చేసి ప్రదర్శనగా ఉంచిన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి గురుమూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల లోని ఎస్సీ బాలుర వసతి గృహం లోని విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన దుప్పట్లను హాస్టల్ వార్డెన్ రాజేష్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ హాస్టల్లో 20 మంది విద్యార్థులు ఉన్నారని వీరికి ప్రభుత్వం దుప్పట్లు కాస్మోటిక్స్ పంపిణీ చేసిందని వాటిని పంపిణీ చేశామని ప్రతిరోజు విద్యార్థుల వద్ద యోగ వ్యాయామం చేయిస్తూ పౌష్టికాహారాన్ని రుచికరమైన భోజనాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.